తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
13 ఏప్రిల్ 2024
పేజీలు : 08







# నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

## ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఫ్రెండ్‌తో కలిసి నకిలీ కరెన్సీ ముద్రణ

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** హైదరాబాద్‌లో నకిలీ నోట్లు ముద్రణ చేస్తున్న యువకులను పోలీసులు పట్టుకున్నారు. వారి దగ్గర నుంచి సుమారు రూ.17 లక్షల విలువైన నకిలీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గంగరాజు అనే యువకుడు ఫేస్‌బుక్‌లో పరిచయమైన సచిన్ పవార్, సురేశ్‌లతో కలిసి నకిలీ నోట్ల ను ముద్రిస్తున్నాడు. వారు సుమారు రూ.17 లక్షలు ముద్రించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఏజెంట్స్ ద్వారా చలామణి చేయడానికి ప్రణాళిక వేసుకున్నారు. ఇందులో భాగంగా బెంగళూరులో తమిళనాడుకు చెందిన రవితో చలామణి చేసేందుకు డీల్ కుదుర్చుకునేందుకు వెళ్లాడు.

బెంగళూరులో డీల్ కుదరకపోవడంతో గంగరాజు హైదరాబాద్ వచ్చాడు. రాజేంద్రనగర్‌లో మరో వ్యక్తితో డీల్ కుదుర్చుకునేందుకు వెళ్లాడు. ఈ విషయం పోలీసులు తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు. అనంతరం నిందితుల మధ్య డీల్ జరుగుతుండగా వారిని ఎస్‌వోటీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. మిగితా మెయిన్ 7లో

# కార్యకర్తలే పట్టుకొమ్మలు మీరు బాగా కష్టపడి పనిచేయాలి



- ఉమ్మడి కీసర మండలం కార్యకర్తల, బూత్ లెవెల్ సమావేశంలో
- మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తుంది
- మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

4

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు మీరు బాగా కష్టపడి పనిచేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సూచించారు. మీ కృషి వలన గెలుపు సాధ్యమైతుందని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకెళ్లి, పనిచేయాలని సూచించారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి కీసర (కీసర,దమ్మాయిగూడ, నాగారం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన కేబిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.

## మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం : మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



**మొయినాబాద్, ఏప్రిల్ 12,(జనం సాక్షి):** గ్రామాల్లో పోలింగ్ బూత్ కేంద్రాల్లో విస్తృతస్థాయి ప్రచారాన్ని నాయకులు చేపట్టాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్నగర్ చౌరస్తాలో గల బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులతో సమావేశ మైయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం 14వ తేదీన సాయంత్రం మొయినాబాద్ కేంద్రంలోని అంజనాదేవీ గార్డెన్లో నిర్వహించే బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని అందరు కలిసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డి హజరవుతారని సూచించారు. గ్రామాలలో పోలింగ్ బూత్ కేంద్రాల అధ్యక్షులు మీమీ గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలను అభిమానులను పెద్ద సంఖ్యలో సమావేశానికి తరలించాలని ఆయన సూచించారు. అదే విధంగా ఇంటింటికి బీజేపీ ప్రచారాన్ని త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు. దేశంలో మూడవ సారి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని ఇందుకు మనందరం కూడా చేవెళ్ల పార్లమెంటు గడ్డపై బీజేపీ జెండాను ఎగరవేసుకుందామని కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి అధ్యక్షులు అందరూ కష్టపడి పని చేస్తే బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఆదివారం జరిగే మండల స్థాయి బీజేపీ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు తూర్పు శ్రీనివాస్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజమల్లేష్, నాయకులు రాజు గౌడ్, మాధవరెడ్డి, మహేందర్ మహి, చంద్రశేఖర్రెడ్డి పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన యాదవ రెడ్డి

**మర్పల్లి ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** మర్పల్లి మండల పరిధిలోని దామస్తాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త యాదవ్ రెడ్డి కాషాయ కండువా కప్పుకున్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం మోడీ చేయడం ఖాయమని ఆయన భీమవ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

- ప్రజా సంఘాలు, మైనార్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల పిలుపు

**తాండూరు ఏప్రిల్ 12(జనంసాక్షి) :** తాండూర్ పట్టణంలో ప్రజాసంఘాలు ,మైనార్టీ సంఘాలు, విద్యార్థి సంఘాలు , విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల వారి ఆశయాలను ఆలోచనలను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నెల చివరి వరకు ఊరు ఊరు వాడ వాడ మనిషి మనిషికి బోధిద్దాం మహనీయులు కోరుకున్న మనుషుల మధ్య అసమానతలు లేని అన్యాయాలు దోపిడీలు కులము కుల వివక్ష లేని మానవియ సమాజాన్ని మనిషిని మనిషి గౌరవించే మనిషిని మనిషి ప్రేమించే సమాజాన్ని నిర్మిద్దాం ప్రజలందరూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా అభివృద్ధి జరగడానికి పోరాడుదాం .ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారు. వారి యొక్క అడుగుజాడల్లో నడుద్దాం. వారి జయంతులను విజయవంతంగా జరపడానికి ఎస్సీ,ఎస్టీ ,బీసీ మైనారిటీ ప్రజలు మేధావులు విద్యావంతులు కవులు కళాకారులు పాల్గొన్నారు. ఈ మహనీయుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి



చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య , విద్యార్థి, నిరుద్యోగ దక్షిణ జేఏసీ నాయకులు అశోక్, ఎంఆర్ పిఎస్ బలరాం, అంబేద్కర్ యువజన సంఘం మనీష్ జై భీమ్ విస్తరణ కమిటీ అధ్యక్షులు జై నరేష్, దళిత సేన అధ్యక్షులు, రాజ్ కుమార్, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ వహాబ్, సిహెచ్ రవికుమార్, ఎంఆర్ పిఎస్ దాస్, నర్సిమ ,మాజీ సర్పంచ్ కృష్ణ ,వెంకటేష్ ఎఈ కోస్గి విజయ్ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు**

**కడ్తాల్ ఏప్రిల్ 12(జనంసాక్షి):** కడ్తాల్ మండల పరిధిలోని రావిచెడ్ గ్రామంలో సిద్దాల విజయ్ కుమార్,భార్య సిద్దాల చందన వయసు 30,గురువారం రాత్రి అనారోగ్య కారణాలవల్ల అకస్మాత్తుగా మృతి చెందారు.చిన్న వయసులో అకాల మరణం పొందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో ప్రజలందరూ కన్నీటి పర్యంతమయ్యారు.తోటి మిత్రుడు భార్య చనిపోవడంతో ఆర్థికంగా సాయపడాలననె ఉద్దేశ్యంతో శ్రీ వెంకటేశ్వర డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతురాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ దహన సంస్కారాల నిమిత్తం రూ,10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## బిజెపి యాచారం మండల స్థాయి నియామకాలు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్12(జనంసాక్షి):** యాచారం మండలంలోని బీజేపీ పార్టీలో ఖాళీగా ఉన్న పదవులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ శుక్రవారం పలువురిని నియమించారు. నియామకం పత్రాలు అందుకున్న వారిలో బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులుగా దేవరకొండ ఈశ్వర్, పార్టీ కార్య దర్శి గా నారిమళ్ల రమేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడిగా వంగూరి జంగయ్య యాదవ్ను నియమించారు. ఇచ్చిన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని రవీందర్ సూచించారు.

## నేడు జిట్టా క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ప్రారంభం

**హాజరుకానున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**జవహర్ నగర్, ఏప్రిల్ 12, జనం సాక్షి :** జిట్టా క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2ను ప్రారంభిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకుడు సోమశేఖరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి శనివారం హాజరవుతున్నారని పేర్కొన్నారు. యువత క్రీడల్లో నైపుణ్యత చాటి రాష్ట్ర, దేశ స్థాయి పోటీల్లో రాణించాలని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్లో యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు.

### జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**అంజన్ కుమార్‌ను స్మరించుకుంటూ క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :**

అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలని యాచారం ఎస్ఐ గోపాల్ ఎస్ఐ సత్యనారాయణలు పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి ఉత్సవాల్లో భాగంగా దివంగత సీనియర్ జర్నలిస్టు భూపతి అంజన్ కుమార్ ను స్మరించుకుంటూ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాలు ఎస్ఐ గోపాల్ ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో యూత్ సలహాదారులు (హెచ్ సి) గోరటి సత్యనారాయణ,గ్రామ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భూపతి భరత్ కార్యదర్శి గౌతమ్ ఘనంగా ప్రారంభించారు. మొదటి బహుమతి అంజన్ కుమార్ జ్ఞాపకార్థంగా రూ 15000 , అటవీ శాఖ లో విధులు నిర్వహిస్తున్న మరాఠీ మహేందర్ రెండో బహుమతి రూ 7500, పోలీస్ శాఖ లో పనిచేస్తున్న తెలగమల్ల రాజేందర్ మూడో బహుమతి 3500 అందజేయుచున్నారు.

# అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

- ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్...

**చేవెళ్ళ, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కరపత్రాన్ని స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించా రు. అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశంలోని అసమానతల పై పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రజాస్వామ్యా న్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. అంబేద్కర్ త్యాగాల పోరాట ఫలితంగా రాజ్యాంగం ద్వారా భారతదేశ ప్రజలకు హక్కులు రిజర్వేషన్లు కల్పించబడ్డాయ న్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. సమ సమాజమే లక్ష్యంగా



కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మొగులయ్య, సెక్రెటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, సంఘ సభ్యులు, మల్లేష్, శ్రీకాంత్, మహేందర్,రాఘవేందర్,మాధవ్,మాణిక్యం,ఇంద్ర కుమార్, అవినాష్,చరణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై

# బిజెపిలో చేరికల పర్వం

**యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**



**తాండూరు ఏప్రిల్ 12(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పలువురు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని యాలాల మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండలం బెన్నూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీలో మండల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో భారీ ఎత్తున బెన్నూరు గ్రామ యువకులు గ్రామ పెద్దలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఎంపీపీ బాలేశ్వర్ గుప్త పార్టీ కండువ వేసి బిజెపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం యాదయ్య గారు దేవనూర్ మాజీ సర్పంచ్ శివకుమార్ గారు తాండూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, నారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

## ఉరెళ్ళ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**చేవెళ్ల, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలం ఉరెళ్ళ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సాయంత్రం అంగరంగ వైభవంగా బోనాలు గ్రామ హనుమాన్ మందిరం నుండి రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వరకు నైవేద్యంగా తీసుకురావడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జాంగిర్, వైస్ ఎంపీపీ శివప్రసాద్, గ్రామ కురుమ సంగం అధ్యక్షుడు ఉబ్బట్టి బీరప్ప, మండల కురుమ సంగం కార్యదర్శి గుడెపు ప్రవీణ్, మాజి సర్పంచ్ నర్సింహులు, కావాలి శ్రీనివాస్, కావాలి కరుణాకర్, కుంచం శివకుమార్, ఎస్ కుమార్, పాల్గొన్నారు.

## శ్రీ శివాంజనేయ దేవస్థానంలో మానస దేవి విగ్రహ ప్రతిష్ట..



**కాప్రా, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :**

కుషాయిగూడ శ్రీ శివాంజనేయ దేవస్థానం శ్రీ స్వయంభుయోగ లింగేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం శ్రీ వాసుకి, నవ నాగ మానస దేవి యంత్ర విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శ్రీ విశ్వేశ్వరగిరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆత్మానంద భారతి స్వామి పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ ఆర్ శివ కార్తిక్ శాస్త్రి దేవతామూర్తులకు యంత్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, కలిశ ఉద్వాసన, ఆలయ సంప్రోక్షణ, భక్తులకు మహా ఆశీర్వచనము, తీర్థప్రసాదోభయ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆద్యాంతం భక్తుల కోలాహలం తో కిటకిటలాడింది, ప్రతి కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చెల్లా ప్రభాకర్, ఉపాధ్యక్షులు గణేష్ ముదిరాజ్, సభ్యులు హనుమంతు, అల్లాదుర్గం సతీష్, పవన్, అమర శ్రీనివాస్, వెంకటేష్, జనార్ధన్, సుధాకర్, భరత్ కుమార్, బిజెపి నాయకులు కాసుల సురేందర్ గౌడ్, సహదేవ్ గౌడ్, నాదం, లక్ష్మణ్, వెంకులు, జ్యోతి రెడ్డి, నాగమణి, చంద్రకళ, కళావతి, బ్రహ్మాచారి, గణేష్ గౌడ్, రమేష్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల జనాలకు అందుబాటులో ఉండే నేతని గెలిపించండి

## ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తా.. మీకోసం అహర్నిశలు పనిచేస్తా

### మహిళలు కాంగ్రెస్‌వైపే ఉన్నారు : రంజిత్ రెడ్డి

మహేశ్వరం (జనంసాక్షి) : చేవెళ్ళ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొంగర కలాన్ లోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను గెలిచిన తర్వాత ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధిని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆయన అసలు ఎవరికి అందుబాటు ఉండరని చెప్పారు. మహిళలు, యువకులు, రైతాంగం కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం మోగించిందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తన 30 రోజులు కష్టపడితే చేవెళ్ల పార్లమెంట్ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు.



రంజిత్ రెడ్డి వివాదరహితుడు : వేం నరేందర్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి వివాదరహితుడని చెప్పారు. ఇక్కడి బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రజలలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శారద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కెఎల్ఆర్, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కందుకూరు జడ్పీటీసి బొక్క జంగారెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కీసరగుట్టలో 'పట్నం' ప్రత్యేక పూజలు

కీసర, ఏప్రిల్ 12 (జనంసాక్షి) : సార్వత్రిక ఎన్నికల మేడ్చల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం కీసరగుట్ట దేవాలయాన్ని పట్నం సునీత మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. శివునికి ప్రత్యేక పూజలు జరిపించి, మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు ప్రత్యేక పూజలు జరిపించి, ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, వివిధ మండల అధ్యక్షులు, గోకుట ఎంపిటిసి మంచాల కిరణ్మయి జ్యోతి ప్రవీణ్ కుమార్, ఈగ శ్వేతా రాజ్ ముదిరాజు , స్వర్ణలత, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ఇప్పటిదాకా రూ.13,33,19,960 నగదు సీజ్

హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటి వరకు రూ. 13,33,19,960/- నగదుతో పాటు ఒక కోటి 87 లక్షల 98 వేల 039 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 19,902.7 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. 153 మందిపై కేసులు నమోదు చేసి 148 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై 312 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని, 205 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2541 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్



కూకట్ పల్లి, ఏప్రిల్ 12(జనంసాక్షి ): కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కొప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు .

# గాలికబుర్ల కొండా విషపు మాటల విశ్వేశ్వర్

ప్రస్తుతం చేవెళ్ల గడ్డ మీద సాగుతున్న ఎన్నికల ప్రచారంలో గాలికబుర్ల విషపు మాటలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. అబద్ధాలను వల్లె వేయటంలో కొంతమంది వారికి వారే సాటి. తిమ్మిని బమ్మిని చేయటంలో, ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పటంలో ఆయన సిద్ధహస్తులు. ఐదేండ్లు ఆయన ఎంపీగా ఉన్నప్పుడు తన నియోజకవర్గ ప్రజలను కనీసం అపాయింట్‌మెంట్ లేకుండా కలవనేలేదు. అటువంటి నాయకుడు నేడు చేవెళ్ళ ప్రాంతంలో తిరుగుతూ ఈసారి చేవెళ్ళ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెబుతున్నారు. ఈ మాటలు విన్నప్పుడు ఒక ముచ్చట గుర్తుకువస్తున్నది. అదేంటంటే ఒక నక్క ప్రమాణం చేసిందట.. ఇంకెవరినీ మోసం చేయనని..! ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిందట తోటి జంతువులను చంపనందుకు అన్నట్లు ఉన్నది. ఆ నక్క, పులి ఎవరో ఈ చేవెళ్ళ ప్రజలకు తెలిసిందే.

ఈ దేశంలో 80 శాతం మంది హిందువులే ఉన్నారు. వారందరికి ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నది. అసలు కాషాయ పార్టీ ఏలుబడిలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమా? దళితులు, బలహీనవర్గాలు, మైనారిటీలపై ఈ పదేండ్ల కాలంలో జరిగిన దాడులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు చాలవా? ఈ ఘోరాలు చాలక మళ్లీ కాషాయ పార్టీని మళ్లీ ఓట్లేసి మన గోతిని మనమే తవ్వుకోవాలా? ఇప్పుడివన్నీ చేవెళ్ల ఓటర్ల మెదళ్లలో నానుతున్న ప్రశ్నలు. ఎందుకంటే ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి.. కొండా విశ్వేశ్వరరెడ్డిగారు ఇటీవల రంగారెడ్డి జిల్లా పెద్దేముల్ మండలంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ... బీజేపీ పోకడలకు విరుద్ధమైన ప్రకటలను గుప్పించారు. ఆ పార్టీ స్వభావానికి, సైద్ధాంతిక ప్రాతిపదికకు పునాది ఆర్ఎస్ఎస్ భావజాలం. దాని ప్రకారం చాతుర్వర్ణ వ్యవస్థ ఈ దేశంలో అమలు చేయాలన్నది కమలం పార్టీ లక్ష్యం. అంటే బ్రాహ్మణాధిత్య భావజాలం పరిఢవిల్లాలి, ఆ భావజాలం పాదాల కింద శూద్రులు, బలహీనవర్గాల వారు నలిగిపోవాలి. కానీ కొండా గారు ఆ సభలో చెప్పిన మాటేంటంటే.. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రజలు, ముఖ్యంగా బడుగు, బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీలు,



మైనారిటీలు బీజేపీని కోరుకుంటున్నారనీ, వారి మద్దతు భారీగా ఉందంటూ ఆయన చెప్పుకొచ్చారు. ఇదెలా సాధ్యమని ఇప్పుడు ఆయా తరగతుల ప్రజానీకం ముక్కున వేలేసుకుంటున్నారు. తామెప్పుడో లౌకికవాదాన్ని బలపరిచే, సామాజిక న్యాయాన్ని అమలు పరిచే కాంగ్రెస్‌కు ఓటేసేందుకు మానసికంగా సిద్ధమైతే... ఇప్పుడు విశ్వేశ్వరరెడ్డి గారు తమ అభిప్రాయానికి భిన్నంగా ఎలా తన ఇష్టానుసారం స్టేట్‌మెంట్లు ఇస్తారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దేశానికి ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు గారికే వీసమెత్తు విలువ, కనీస గౌరవం ఇవ్వని ప్రధాని నరేంద్ర మోడీ కోట్లాదిగా ఉన్న బడుగు, బలహీనవర్గాల వారిని ఎలా ఉద్ధరిస్తారన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ముర్ము గారు ఆదివాసీ, అందునా భర్త చనిపోయిన స్త్రీ కాబట్టి... ఆమెను అయోధ్య రామమందిర ప్రతిష్టాపనకు ఆహ్వానించలేదన్న సంగతి అందరికీ తెలిసిందే. మొన్నటికి మొన్న మాజీ ఉప ప్రధాని ఎల్.కే. అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేసిన సందర్భంలో ఆయన అనారోగ్యం కారణం వల్ల రాష్ట్రపతి భవన్‌కు రాలేకపోయారు. ఆ తర్వాత కొద్ది రోజులకు స్వయంగా రాష్ట్రపతితోపాటు ప్రధాని మోడీ కూడా అద్వానీ ఇంటికి వెళ్లారు. ఆయనకు భారతరత్న అవార్డును ముర్ము ప్రదానం చేశారు. ఆ సందర్భంగా మోడీ అనుసరించిన తీరు అత్యంత వివాదాస్పదమైంది. అద్వానీకి రాష్ట్రపతి అవార్డును అందజేస్తున్న సమయంలో మోడీ... దర్జాగా కుర్చీలో కూర్చుని ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో సంబంధిత ఫొటోలన్నీ చక్కర్లు కొట్టటం, బీజేపీపై, మోడీపై నెటిజన్లు దుమ్మెత్తి పోయటం మనకందరికీ ఎరుకే. ఇంకో ముఖ్యమైన విషయమేమంటే... దేశంలో బీసీ కులగణనను చేపట్టాలంటూ కాంగ్రెస్‌తో పాటు పలు పార్టీలు కోరుతూ వస్తున్నాయి. కానీ స్వయంగా తాను బీసీనని చెప్పుకునే ప్రధాని మోడీ ఈ విషయంపై నోరు విప్పరు. విధానపరంగా దానిపై ఇప్పటి వరకూ ఒక ప్రకటన కూడా చేయరు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ కోరినా పట్టించుకోరు. అంటే బీసీ కులగణన చేపడితే, వారి జనాభాకు అనుగుణంగా సీట్లు, పదవులు ఇవ్వాల్సి వస్తుంది. జనాభాకు



అనుగుణంగా నిధులు కేటాయించాల్సి వస్తుంది. బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, దానికి జవసత్వాలు కల్పిస్తే, మిగతా బీజేపీ నేతల పప్పులుడకవు. ఈ రకమైన కారణాల రీత్యా బీసీలను ఎదగనీయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. కానీ ఓట్ల కోసం ప్రధాని మోడీ మాత్రం బీసీల జపం చేయటం పరిపాటిగా మారింది. ఈ విషయాలన్నీ తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్న కొండా గారిని మనం ఏమనాలి..? ఇవన్నీ తెలిసి కూడా చేవెళ్ల ఓటర్లు బీజేపీకి ఓటేయాలా..? అందుకే విజ్ఞత కలిగిన ఇక్కడి ఓటర్లు... ఈసారి చైతన్యాన్ని ప్రదర్శించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకమై... కాషాయ పార్టీకి కర్రుగాల్చి వాత పెట్టాలంటూ చేవెళ్ల లోక్‌సభ నియోజవర్గానికి చెందిన మేధావులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. చరిత్రలో చేవెళ్ల ప్రజలు ఎప్పుడూ చైతన్యవంతంగా ప్రతి సందర్భంగా ప్రవర్తించారు. ఈ దఫా కూడా అదే విధంగా ప్రయత్నిస్తారన్న విషయం తెలిసిందే.

సాగర్ కెవి
పొలిటికల్ అనలిస్ట్

# కార్యకర్తలే పట్టుగొమ్మలు.. మీరు బాగా కష్టపడి పనిచేయాలి

- ఉమ్మడి కీసర మండలం కార్యకర్తల, బూత్ లెవెల్ సమావేశంలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరుస్తుంది
- సునితా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి : వజ్రేష్ యాదవ్



**కీసర, ఏప్రిల్ 12 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు మీరు బాగా కష్టపడి పనిచేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సూచించారు. మీ కృషి వలన గెలుపు సాధ్యమైతుందని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకెళ్లి, పనిచేయాలని సూచించారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి కీసర (కీసర,దమ్మాయిగూడ, నాగారం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన కేబిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి సునీత రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంటు ఎన్నికల ఇంఛార్జ్ మైనంపల్లి హన్మంత రావు, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు చాలా అభివృద్ధిలో పనులు చేశారని గుర్తు చేశారు. మీ అమూల్యమైన ఓటు వేసి, నన్ను గెలిపించగానే మన ప్రభుత్వ సహకారంతో, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు బాటలు వేస్తానని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

### రాష్టంలో బిఆర్ఎస్ పార్టీకి మిగిలేది అయ్యా కొడుకులే : హరి వర్ధన్ రెడ్డి

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి మిగిలేది అయ్యా కొడుకులేనని, త్వరలోనే ఆ పార్టీకి చాలా మంది వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలనా దక్షతకు రాష్ట్ర ప్రజలందరూ మద్దతు పలుకుతున్నారని, అది రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రస్ఫుటంగా కనపడుతుందని, కేసిఆర్, కేటీఆర్ లు ఉత్తర ప్రగల్భాలు మానుకుని, ముందు వాళ్ళ ఇల్లు చక్కదిద్దుకోవాలని, రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.

### గెలుపే లక్ష్యంగా ముందుకు : వజ్రేష్

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తోటకూర వజ్రేష్ యాదవ్ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు చేయడంతో ముందుండటం, కాంగ్రెస్ పార్టీతోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వంద రోజుల పాలనలో 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత, మన ప్రభుత్వానికే దక్కిందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం,500 రూ లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇలా పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, కొన్ని రోజులు పార్టీ కోసం కష్టపడిపని చేద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ స్థానాలు గెలిస్తే ఢిల్లీలో సీఎం రేవంత్‌కు బలం పెరుగుతుందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని, తద్వారా మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు.

మేడ్చల్ నియోజకవర్గం కీసర శ్రీ రామ లింగేశ్వర స్వామీ వారిని దర్శించుకొని కీసర ఉమ్మడి మండల కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ మంత్రి, ఎం.ఎల్.సి పట్నం మహేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్, కీసర మండల అధ్యక్షుల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల్ల కుమార్, కౌన్సిలర్లు గోగుల సరిత వెంకటేష్, వరగంటి వెంకటేష్, పంగ హరిబాబు, ఎంపిటిసి మంచాల కిరణ్మయి ప్రవీణ్ కుమార్, రాముడి స్వప్న విజయ్ రెడ్డి, నల్ల మధుసూదన్ రెడ్డి జూపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఏప్రిల్ 14 న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుందాం



**రాజేంద్రనగర్ (జనం సాక్షి)** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, దళిత ధ్యాస విమోచకుడు, శ్రీ జనోద్దారకుడు నిరంతరం మానవ హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ భీమ్ రాం అంబేద్కర్ 133వ జయంతిని ఏప్రిల్ 14న రాజేంద్రనగర్ లో ఘనంగా నిర్వహించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవాలు కమిటీ తరపున అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పరపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఎడ్ల కాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్, ఒక కోశాధికారి పెండ్యాల జంగయ్య, చాలా కమిటీ మాజీ అధ్యక్షుడు మంత్రి చంద్రశేఖర్, పలుగు చెరువు మహేష్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ స్థానంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చారిత్రాత్మకమని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటాందామని తెలిపారు. అనంతరం అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, పంబల రాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 14న పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభ




**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** కరీంనగర్‌లో ఈ నెల 14న జరిగే పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభ విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గంటా విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో పటేల్ యూత్ ఫోర్స్ గర్జన పోస్టర్లను ఫోరం సలహాదారులు సతీష్, కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పటేల్ యూత్ ఫోర్స్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ హౌజింగ్ బోర్డు కాలనీలోని వీ కన్వెన్షన్‌లో పటేల్ యూత్ గర్జన నిర్వహిస్తున్నామని, గడిచిన ఏడాది కాలంగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మున్నూరుకాపు విద్యార్థులు చదువుల కోసం హైదరాబాద్‌కు వస్తుంటారని, వారికి సరైన వసతి లేక ప్రైవేట్ హాస్టల్లో నివాసం ఉంటున్నారన్నారు. వెయ్యి మంది బాలబాలికల కోసం వసతి గృహం సాదించుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే ప్రతి ఒక్క మున్నూరుకాపు తమ పేర్లకు పటేల్ను జోడించుకోవాలని, పటేల్ గెజిట్ను సైతం సమిష్టిగా సాదించుకుంటామన్నారు. 14న జరిగే పటేల్ యూత్ ఫోర్స్ గర్జన సభకు జిల్లా వ్యాప్తంగా మున్నూరుకాపు జర్నలిస్టులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.